Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 297 17 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ.

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు

రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే

న్యూఢిల్లీ,డిసెంబర్16 (తెలంగాణ సమాజం ):

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు.



## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

### అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు

హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం ):

ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.



మిగతా 2 లో

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

### రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభ్వుతం లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):

భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది.



మిగతా 2 లో

## జై శ్రీ రామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య

### మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం ):

జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది.



## అసెంబ్లీ జరుగుతున్నప్పుడు విధాన ప్రకటనలా

### – భట్టి ప్రకటనల పై కెటిఆర్ అభ్యంతరం

హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం ):

అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు. ఫోటోలు తీయొద్దు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లకు ప్రవేశం లేదు అంటున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మొత్తం ఇక్కడే తిరిగేవారని కేటీఆర్ గుర్తుచేశారు. 2009–14 వరకు అసెంబ్లీలో తప్పుదోవ పట్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద జరుగుతున్న పరాజితం.. ఒడిపోయాన కాంగ్రెస్ అభ్యర్థులను వేదికలపై కూర్చోబెడుతున్నారని మండిపడ్డారుద. దీనిపై చర్య తీసుకోవాలని కోరామన్నారు. లాగచర్ల రైతుల అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. అప్పుల విషయంలో తప్పులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆర్బీఐ రూ.3 లక్షల 90 వేలా కోట్లు అంటే, ప్రభుత్వమెమో రూ.6 లక్షల 90 వేలా కోట్లు అంటున్నారని , ఇది తప్పన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. ఇది కూడా సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని కోరామని చిట్ చాట్ లో కేటీఆర్ వివరించారు.



## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు



మిగతా 2 లో

- కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు,
- పట్టణాలు చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా
- కాంగ్రెస్ పేచీ : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం ):

బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒటేయొద్దు – ఢిల్లీ సీఎం అతిషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):



వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు.

తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# రక్షణ కవచం నిర్లక్ష్యం ఫలితం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం. యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రిం చుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

# బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు

మొదటి పేజీ తరువాయి

గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా?.ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

మొదటి పేజీ తరువాయి

వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

# బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

# రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

మొదటి పేజీ తరువాయి

నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్‌లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయటకొస్తారు' అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షపార్టీ నేతలపై ఈడి దాడులతో కేంద్రం అవినీతిపరులుగా ముద్ర వేస్తోంది. ఆ సమయంలో వారు బిజెపిలోకి చేరుతున్నారు. వీరలా బిజెపిలోకి చేరగానే.. అవినీతిపరులు కాస్తా.. నీతిపరులైపోతున్నారన్న అర్థం వచ్చేలా సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతంలో మీకు వ్యతిరేకంగా ఓటు వేస్తే? వ్యతిరేకంగా మీరు ప్రతీకారం తీర్చుకోకూడదు' అని ఖర్గే హితవు పలికారు. కాగా, ఎగువ సభలో మణిపూర్ సంక్షోభం అంశాన్ని ఖర్గే లేవనెత్తారు. ప్రధాని మోడీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారు. కానీ ఆయన ఇంతవరకు మణిపూర్ వెళ్లలేదు. అక్కడికెళ్లేందుకు ఆయన ఇష్టపడడం లేదు అని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో రాహుల్ మణిపూర్‌కి వెళ్లారని, అక్కడి యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. 'మీకు చాలా భద్రత ఉంది. అయినా మణిపూర్‌కి మీరెందుకు వెళ్లడం లేదు? మీరు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు' అని ఖర్గే ప్రధానిని నిలదీశారు.

# జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య

మొదటి పేజీ తరువాయి

భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

# విజయ్ దివస్ సారథి జగ్జీవన్ రామ్

**– కదిరికోట ఆదెన్న, తెలంగాణ సమాజం ఎమ్మిగనూరు**

భారత దేశ రక్షణ శాఖ మంత్రిగా పాకిస్తాన్ ను ఓడించి బంగ్లాదేశ్ ఆవిర్భావానికి బాటలు వేసిన "విజయ్ దివస్" సారధి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న" పేర్కొన్నారు. సోమవారం 1971 పాకిస్తాన్ తో తలబడి సాధించిన విజయానికి ప్రతీక డిసెంబర్- 16 "విజయ్ దివస్" సందర్భంగా యుద్ధానికి సారథ్యం వహించిన అప్పటి రక్షణ శాఖ మంత్రి స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1971 డిసెంబర్ 3 న బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్తాన్) పై పాకిస్తాన్ సైనిక దాడికి దిగిందన్నారు. దీంతో యుద్ధంలో జరిగిన మారణకాండ కు కోట్ల మంది ప్రజలు బలైపోయారన్నారు. ఈ సమయంలో... బంగ్లాదేశ్ భారత ప్రభుత్వాన్ని శరణు కోరడంతో.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రపంచ దేశాల నాయకులకు పరిస్థితులు విశదీకరించి అప్పటి రక్షణ శాఖ మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ను యుద్ధానికి నాయకత్వం వహించాలని కోరడం జరిగిందన్నారు. భారత సైనికులలో తాను ఒకరై 14 రోజులు పాకిస్తాన్ పై వారి భూభాగంలో "భీకర పోరు" చేసి విజయం సాధించడంతో పాకిస్తాన్ సైనాధికారి "జనరల్ నియాజి" లొంగుబాటును ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారత సైన్యం విజయం సాధించిన మొదటి యుద్ధం దళితుడైన "జగ్జీవన్ రామ్" నాయకత్వాన జరిగింది కావడం ఒక చారిత్రాత్మక విషయమన్నారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం జగ్జీవన్ రామ్ ను మరణాంతరం "ఫ్రెండ్స్ ఆఫ్ లిబరేషన్ వార్" అవార్డుతో గౌరవించిందన్నారు. ఈ యుద్ధ విజయం ఫలితంగా నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం "సోవియట్ రష్యా"తో 30 సంవత్సరాలు "శాంతి స్నేహ ఒప్పందం" కుదుర్చుకొని రక్షణ మంత్రిగా యుద్ధ సమయంలో చనిపోయిన జవాన్ కుటుంబాలకు పునరావాసం చర్యలు తీసుకొని ఆదుకోవడమే కాకుండా, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పిస్తూ... మరణించిన జవాను భార్యలు వితంతువుల కోసం "కుటుంబ పింఛన్" ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి భూమి పంపిణీ తో పాటు వారి పిల్లలకు ఉచిత విద్యను అందించి, సైనిక ఆసుపత్రులను నిర్మించి రక్షణ శాఖను పటిష్టం పరిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో సైనికులతో కలిసి యుద్ధంలో పాల్గొని సాహసం చేసిన చరిత్ర ఒక బాబూ జగ్జీవన్ రామ్ కే దక్కిందని కొనియాడారు. మహనీయుల చరిత్రను జాతి సమైక్యతకు, దేశ సమగ్రతకు పాటుపడేలా కృషి చేయాల్సిన అవసరం ప్రతి పౌరుడు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ కాలనీ సీనియర్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం.

**తెలంగాణ సమాజం**

**వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశము జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి సమీక్షంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కోసం నూతన మండలాల ఎన్నికల విషయం మరియు హైకోర్టు సుప్రీంకోర్టు సమాచార పరిరక్షణ కమిటీ వేసిన లేఖలు అనుకూలంగా వచ్చిన లేఖల విషయం గురించి కిందిస్థాయి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ తప్పుడు ధ్రువ పత్రాలను సమాచారం అందిస్తున్న వారిపై ఆయా సెక్షన్ నెంబర్లను అనుసరించి వారిపై పోలీస్ కంప్లైంట్ పెట్టాలని నిర్ణయం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర గవర్నమెంటు వెంటనే స్పందించి సమాచార హక్కు చట్టం కమిషన్ నియమించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఇన్చార్జ్ పూర్ణ కుమార్, వరంగల్ యూత్ కన్వీనర్ సాదా బోయిన రాజు, న్యాయవాది మహమ్మద్ రహీముద్దీన్, వరంగల్ ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ కుస సుదర్శన్, వర్ధన్నపేట ఇంచార్జ్ నాగరాజు, నర్సంపేట ఇంచార్జ్ జాటోతు యాకుబ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు చెలుకల పెల్లి రాజు ప్రధాన కార్యదర్శి గూగులోత్ అమృ నాయక్,దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ మండల ఉపాధ్యక్షుడు మనుబోతుల శివకుమార్ నర్సంపేట మీడియా ఇంచార్జ్ మాదారపు శ్రీనివాస్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ , ఉపాధ్యక్షుడు పుట్ట సురేష్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ ప్రధాన కార్యదర్శి బానోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి.

## జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామనికి చెందిన మేకల శ్రీను గొర్రెల కాపరి గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి 10 గొర్రెలను చంపాయని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ నష్టపోయిన మేకల శీను కుటుంబాన్ని నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, ఉమ్మడి రాష్ట్రంలో గొర్రెలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చేయించేదని, కానీ గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయకపోవడంతోటే కుక్కల దాడిలో, ఇతర కారణాలు చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందక గొర్రెల కాపర్లు పూర్తిగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు, ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే గొర్రెల కాపరులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇప్పటికైనా కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని వారు అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి మూగజీవాలకు ఇన్సిడెంట్ చేయించాలని వారు డిమాండ్ చేశారు.



# రుణమాఫీపైప్రభుత్వం తప్పుడు ప్రచారం రైతు బరోసా తక్షణంఅమలు చేయాలి

## పేదలందరికీ రూ.12వేలుఇవ్వాలి రైతాంగఆందోళనలపైనిర్భందంఎత్తివేయాలి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు తెలంగాణరైతుసంఘంఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా ధర్నాలు

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 16:**

ఖమ్మంరైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రూ.2 లక్షల లోపు రుణాలున్న రైతుల్లో ఎక్కువ మంది మాఫీ జరగలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాష్ట్ర వ్యాపితంగా 50 లక్షల మంది రైతులుంటే అందులో 50 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని రూ.2 లక్షల లోపుఉన్న రైతులలో కూడా వివిధ కారణాలతో మాఫీని నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం పిలుపుమేరకు సోమవారం ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండలకేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ అర్బన్, రఘునాదం మండల కేంద్రాలవద్ద జరిగిన ఆందోళనలలో పాల్గొన్న హేమంతరావు మాట్లాడుతూ పాస్పుస్తకాలు లేవని, కుటుంబ సభ్య సంఖ్య సరిపోలేదని రుణమాఫీని నిలుపుదల చేశారని మరణించిన రైతులకు సంబంధించి రుణమాఫీ జరగలేదన్నారు. 4వ దఫా రూ.3 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా రైతుల ఖాతాలలో జమకాలేదన్నారు. రైతు బరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఊరిస్తుందని అమలుకు వాయిదాలు పెడుతుందని ఆరోపించారు. సంవత్సర కాలంగా రైతు బరోసా లేదని నవంబర్, డిసెంబర్ అంటూ వాయిదాలు వేసి ఇప్పుడు సంక్రాంతి అంటున్నారని రైతుబరోసాను రైతుల ఖాతాలలో వెంటనే జమచేయాలన్నారు. రైతు బీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని హేమంతరావు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని వారు తెలిపారు. దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న రైతాంగం పోరాటం బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీచార్జీలు చేయడం నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు నూతన సాగు చట్టాలను దొడ్డిదారిన అమలు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని రైతాంగ ఉ ద్యమాలకు సంబంధించి నమోదైన కేసులన్నింటినీ తక్షణం ఎత్తివేయాలని, ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న రైతులను తక్షణం ఉపసంహరింపచేయాలని హేమంతరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి అమలు చేయనున్న ఆర్థిక చేయూత పథకాన్ని భూమిలేని ప్రతి పేదవానికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ, గ్రామీణ పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపచేయాలన్నారు. ఖమ్మం రూరల్, అర్బన్, రఘునాధపాలెం మండల రెవిన్యూ అధికార్లకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందచేశారు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, పాసంగుల చంద్రరావు, బానోత్ రామ్కోటి, మిడికంటే పెద్ద వెంకటరెడ్డి, మామిడి సుర్యనైడ్డి, వెన్నం భాస్కర్, శ్రీనాధరెడ్డి, వెంపటి రాము పాల్గొనగా అర్బన్ కార్యాలయం ముందు ధర్నాలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్.కె. జానిమియా, మహ్మద్సలాం, పగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనెశశిధర్,ఎస్.కె. సైదా, పోటుపూర్ణచంద్రరావు, జ్వాలా నర్సింహారావు, ప్రతానపు రామనాధం తదితరులు పాల్గొన్నారు.రఘునాధపాలెం మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ మండల కార్యదర్శి శాకమూరిశ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బాగం ప్రసాద్, బానోత్ చీనా, బానోత్ రవి, సురభిశ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం

## -మాజీ జెడ్పిటి దశరథ నాయక్

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16**

కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో గ్రామస్థులు 255 మంది వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం వల్లనిర్వాహకులకు మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పి ఎ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,వైస్ యంపిపి బావాండ్లపల్లి ఆనంద్,జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కంబాల రమేష్,ప్రేమ్ కుమార్,శ్రీను,కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.



# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 16:**

ఖమ్మంప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.


ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి.

## సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.సమగ్ర ఉద్యోగుల డి టి ఎఫ్ మండల అధ్యక్షులు సమ్మెకు మద్దతు .

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

వరంగల్ జిల్లా కేంద్రమైన ఏకశిల పార్క్ వద్ద వరంగల్ %ట%హన్మ కొండ జిల్లా కు చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ పరిష్కరం కోసం చేస్తున్న సమ్మెకుశిబిరం నకు హాజరైన డి టి ఎఫ్ చెన్నారా వుపేట మండల శాఖ ఆధ్యక్షులు అంగోత్ భద్రయ్య ఈసంద ర్భంగా మాట్లాడుతూ విద్యా శాఖ లో కాంట్రాక్ట్ పద్ధతిలో చాల కాలంగా చాలి చాలని వేతనం తో విధులు నిర్వహి స్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ చేయాలని ,ఉద్యోగ భద్రత కోసం ,ఇతర నియామ కం లో వెయిటేజీ లాంటి ప్రధానమైన ఆరు డిమాండ్ లు న్యాయ మైనవి అన్నారు సమస్యలు పరిష్కరించబడే వరకు ఇదే పట్టుదల తో పోరాటం చేయాలని అన్నారు సమస్యల పరిష్క రానికి పోరాటమే సరైన మార్గం అన్నారు గతం లో వరంగల్ ధర్నా పాయింట్ కు విచ్చేసి అధికారం లోకి వచ్చిన వెంటనే సచివాల యానికి పిలిచి సమస్యలు పరిస్కరిస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చాలని కోరినారు ఈకార్యక్రమంలో నా వరంగల్ హనుమకొండ జిల్లాల అధ్యక్షులు శ్రీధర్, షఫీ, యాదగిరి , సుజాత. బాలు , సంపత్ ,స్వామి ,అశోక్ తేజస్విని, పల్లవి, స్వప్న ,రజిత, రజిని, సరిత, అనిత, తదితరులు పాల్గొన్నారు



## అధైర్య పడొద్దు అండగా నేనుంటా బిజెపి పార్టి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16**

ఊరుకొండ మండల కేంద్రంలో రాచాలపల్లి కాల్య తండ కి చెందిన లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో ఈ రోజు ఉదయం అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. బిజెపి ఊరుకోండ మండల నాయకులు ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/-రూపాయలు రాచాలపల్లి కాల్య తండ బిజెపి నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి నాయక్, దేవేందర్ నాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, దాసు నాయక్, శివా నాయక్,ప్రయా మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్.

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16.**

అయ్యప్ప స్వామి కటాక్షంతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు ఆచరించారు.నకిరేకల్ కేంద్రంలోని ఆదివారం రాత్రి జరిగిన ఐశ్వర్య సాయి మందిరంలో స్వాముల ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.పూజ కార్యక్రమంలో భక్తుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్వామి మాలధారణ ధరించటం ఒక అదృష్టం అని మాలాధారణ వల్ల నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణ అలవర్చుకోవటం దేవుని కృప కటాక్షం కలుగుతుందని ఆ కుటుంబంపై ఎల్లప్పుడూ దేవుని కృప ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపట్ల శేఖరు,బాలు నాయక్,శ్రీనివాస్,రామారావు, వేణు,రవి,బిక్షం,మధుబాబు తదితరులు పాల్గొన్నారు.





## భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి

**పరిగి డిసెంబర్ 17తెలంగాణ సమాజం రిపోర్టర్**




బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకులగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మీ మీ మండల కేంద్రలలో ఉదయం 11 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించాలి మరియు ప్రెస్ మీట్ పెట్టాలని విజ్ఞప్తి

## సదరం సర్టిఫికెట్ల పంపిణీ ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు

**దోమ డిసెంబర్ 17 తెలంగాణ సమాజం రిపోర్టర్**

మండల మహిళా సమైక్య దోమ నందు వికలాంగులకు సదరం క్యాంప్ ద్వారా మండలమునకు 11 సదరం ధ్రువపత్రాలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా పంపిణీ నిమిత్తము వచ్చినందున వాటిని సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే జ్యోతి, ఏపీఎం సురేష్, మండల విద్యాధికారి వెంకట్, అకౌంటెంట్ మంజుల, సీసీలు సుజ్ఞాని, అంజమ్మ, మరియు లబ్ధిదారులు పాల్గొనినారు




## ఆర్టిజెన్ల టి వి జేఏసీ ఇందిరా పార్కు మహాధర్నా సభను విజయవంతం చేయండు టీవీ జెఎసి స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య.

**మాడుగుల పల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16.**

విద్యుత్ వ్యవస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని నేడు కచ్చితంగా హామీని అమలు చేయాలని టీవీ జెఎసి కో చైర్మన్ చింత ఎల్లయ్య వాపోయారు. టీవీ జెఎసి స్టేట్ పిలుపుమేరకు ఈనెల 18 న చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ మహాధర్నా కు ఆర్టిజన్లందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని టీవీ జేఏసీ స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా మదుగులపల్లి 132/33 కెవి ఎస్ఎస్లో కార్మికులను స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య ధర్నాకు రావాలని మద్దతుగా నిలవాలని కార్మికులను ఆహ్వానించారు.టీవీ జేఏసీ తలపెట్టిన సభ తో ప్రభుత్వం కళ్లు తెరవాలని అందుకోసం రాష్ట్ర టిఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ కార్యక్రమా%శీ% విజయవంతం చేసేందుకు సంసిద్ధం కావాలని ఇది చివరి అవకాశంఅన్నారు.గత ప్రభుత్వం రెగ్యులర్ చేశామని కాలయాపన చేయడం జరిగినదని మనం కోరి తెచ్చుకున్న మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఇంధన శాఖ మంత్రివర్యులు పై న్యాయం చేస్తారనే అపారవిశ్వాసం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి,సతీష్,ఉపేందర్, కాసిం తదితరులు పాల్గొన్నారు.



## భారత రాష్ట్ర సమితి నాయకులకు, పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి

**-కల్వకుర్తి నియోజకవర్గ అన్ని మండలాలకు విజ్ఞప్తి -ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్**

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16**



బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ పిలుపుమేరకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగ. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం 17-1224 ఉదయం 11 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించాలని విజ్ఞప్తి. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము.

## సమాచారం ఇవ్వకుండానే ఇంటి విద్యుత్ నిలిపివేత. అంధకారంలోకి ఎస్సీ కాలనీ.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16.**

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు మొదలుకొని ఎస్సీ, ఎస్టీల గృహ విద్యుత్తు ఉచితంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేస్తున్న నేపథ్యంలో ఇర్కిగూడెంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారందామరచర్ల మండలం ఇరికిగూడెం ఎస్సీ కాలనీవాసులకు సమాచారం ఇవ్వకుండా గృహ విద్యుత్ వైర్లను విద్యుత్ అధికారులు తొలగించారు. గ్రామస్తులు గృహజ్యోతి కోసం అప్లై చేసుకున్నామని విద్యుత్ అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వైర్లను తొలగించడం సమంజసం కాదని తెలిపారు.గత ప్రభుత్వం 100 యూనిట్ల ఫ్రీగా ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం 200 యూనిట్లు ఫ్రీ గా ఇస్తుందని విద్యుత్ మీటర్లు పెట్టుకోవాలని లేదంటే గృహ విద్యుత్తు సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఇదంతా ప్రభుత్వ నిబంధన ప్రకారమే తొలగించడం జరుగుతుందని పూర్తి సమాచారం కోసం ఏ డి ని,డి ఈ ని సంప్రదించాలని ఏఈ అబ్దుల్లా హబీబ్ పేర్కొన్నారు.



## నేడుమంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 16**

ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కులను మంగళవారం ఉదయం 11గంటలకు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. లబ్ధిదారులతో పాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు.



## జీవిత,ఆరోగ్య బీమాప్రీమియంల పై కేంద్రం జీఎస్టీ భారం తగ్గిస్తుందా.

**ప్రత్యేకప్రణాళికనుఅనుసరిస్తారా.పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీరామసహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్16**



ఖమ్మం:జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా. పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా.అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా..సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత..ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## బాలసదనాన్నిఆకర్షణీయంగా తీర్చి దిద్దాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**బాల సదనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 16:**

ఖమ్మంబాలసదనాన్నిఆకర్షణీయంగాతీర్చిదిద్దాలని, దీనికి సంబంధించిన పనులను పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాల సదనంలోని స్థలంలో ఉన్న బండలను తొలగించి భూమి చదును చేయాలని అధికారులకు తెలిపారు. అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలకు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, భవనం గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు



# జిల్లాలో ప్రశాంతంగా జరిగిన గ్రూప్ 2 పరీక్షలుజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## రెండు రోజులపాటు సజావుగా పరీక్షల నిర్వహణసోమవారం

## ఉదయం గ్రూప్ 2పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో, డిసెంబర్-16:**

ఖమ్మం.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు.అంతకుముందు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్%ఒ%బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమోత్సవం

## విష్ణునంబూద్రి గురుస్వామి చేతుల

## మీదగా వైభవంగా ఇరుముడికార్యక్రమం

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 16**

ఖమ్మం ముదిగొండ గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవాలయంలో నిర్వహించ్చి న ఇరుముడి కార్యక్రమంలో గురుస్వాములు కట్ల పుల్లయ్య గురుస్వామి బాదం నరేష్ గురు స్వామి బాదం ఆంజనేయులు గురు చింతల కృష్ణ గురు స్వాము ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వందలాదిమంది భక్తుల నడుమ అయ్యప్ప నామస్మరణతో మారు మోగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం శ్రీలక్ష్మీనరసింహస్వామి గుడి ఆవరణలో ఈ యొక్క విరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తుల భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి తమ 41 రోజులు దీక్షతో అయ్యప్ప స్వామి వారి దర్శనం కోసం నెయ్యి నింపిన టెంకాయతో నెయ్యాభిషేక దర్శనం కోసం ఇరుముడి కట్టించుకొని అయ్యప్ప స్వామిములు హరిహర పుత్రుడు అయ్యప్పనామ స్మరణతో మారు మోగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమ మహోత్సవ కన్నుల పండుగలా నిర్వహించారు కార్యక్రమంలో స్వాములంతా విరుముడి%శ్రీ% కట్టించుకుని హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి దర్శన భాగ్యంకోసంబయలుదేరారు ఆ స్వామివారి మాల ధరించి 41 రోజులు భక్తిశ్రద్ధలతో చేసిన దీక్షలో తెలిసి తెలియక ఏమన్నా తప్పులు జరిగి ఉంటే క్షమించివారి యందు దయ సూపి మీయొక్క దర్శన భాగ్యాన్నికలగజుపాలని మాల ధరించిన స్వాముల కుటుంబ సభ్యులు స్వాములకు దర్శన భాగ్యాన్ని కలగ చపాలని అయ్యప్ప స్వామి వారిని భక్తిశ్రద్ధలతో కోరుకుంటున్నారు





# చలో అసెంబ్లీ అడ్డుకున్న పోలీసులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ డిసెంబర్ 17 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో సోమవారం ఉదయం మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల కోసం చలో అసెంబ్లీ వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని వివరాలు సేకరిస్తున్న దృశ్యాలు దోమలో మాజీ సర్పంచ్ సంగం నాయకులు రాజిరెడ్డి ఇంటి వద్ద పోలీసులు




# పోలవరం, అమరావతి రెండు కళ్లు

## పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్

## నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్

## రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సరర్వనాశనం

## పోలవరంపై అధికారులతో సమీక్ష.సందర్శన

## సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**ఏలూరు,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఫీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు. చైనాలో ఉండే త్రీ జాగాడ్జెస్ డ్యాం కంటే పోలవరం ఎత్తయిన ప్రాజెక్టు అని చెప్పుకొచ్చారు. 2014లో తెలంగాణాలోని ఏడు మండలాలు ఇస్తేనే ప్రమాణం చేస్తానంటే, కేంద్రం





ఆ మండలాలను విలీనం చేశారని తెలిపారు. అప్పట్లో డయాఫ్రం వాల్‌ను460 కోట్లతో బావర్ సంస్థ నిర్మించిందని.. మొత్తం మీద 72 శాతం పనులు చేశామన్నారు. 30 సార్లు పోలవరం వచ్చానని.. అలాగే 80 సార్లు వర్చువల్‌గా రివ్యూ చేసినట్లు తెలిపారు. అటువంటి ప్రాజెక్టును వైసీపీ సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. 2020లో కాపర్ డ్యాం గ్యాప్‌ను కట్టకపోవడంతో వరద వలన డయాఫ్రం వాల్ దెబ్బతిందని.. ఇప్పుడు డీ వాల్ కట్టాలంటే రూ.2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. రూ.440 కోట్లు అప్పటి డి వాల్‌కు అయ్యిందని.. కేంద్రం పోలవరంకు ఇచ్చిన నిధులను మళ్ళించారన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సివిల్ వర్క్స్ 71.3 శాతం తాము చేస్తే, వారు కేవలం 3.5 శాతం మాత్రమే చేశారని వెల్లడించారు. రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని.. పనులను వేగవంతం చేయనున్నామన్నారు. 'వచ్చే ఏడాది జనవరి 2 న డయాఫ్రం వాల్ పనులు ప్రారంభిస్తాం.. 2026 మార్చి నాటికి పూర్తవుతాయని అధుకారులు అంటున్నారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం జరగాలి అని అంటున్నా.. 2027 నాటికి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామంటున్నారు. ఇంకా ముందే పూర్తి చేయాలని అధికారులకు చెప్పా. 2026 నాటికి నీటిని నిల్వ చేసే పరిస్థితి రావాలని అంటున్నాను. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను 2026 నాటికి పూర్తి చేస్తాం. ప్రాజెక్టును 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానం జరగాల్సి ఉంది. ఇతర రాష్ట్రాలతో కొంత వివాదాలు ఉన్నాయి.. వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం' అని తెలిపారు. 'మంచి చేసే వారితో పాటు చెడు చేసేవారిని గుర్తుంచుకోవాలి. విధ్వంసం చేశారు.. చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంది. 2019తరువాత కూడా టీడీపీ అధికారంలో ఉంటే 2021నాటికు ప్రాజెక్టు పూర్తయ్యేది. ఒక వ్యక్తి మూర్ఖత్వానికి , రాక్షసత్వానికి ప్రాజెక్టు బలయ్యింది. నాశనం చేసిన ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను దేవుడు నాకు అప్పగించింది. అయిదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు చేయకపోవడం వలన రూ.15 వేల కోట్ల వరకు నష్టం వచ్చి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తయితే, ఆ లాభం కూడా వచ్చి ఉండేది. అది కూడా నష్టపోయారు. హైదరాబాద్ ఆదాయం వలన సరాసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదట స్థానంలో ఉంది. పోలవరం, అమరావతి రెండు కళ్లను పొడిచేసి, నాశనం చేశారు. ప్రజలు వారికి శిక్ష విధించారు. 11 సీట్లు ఇచ్చారు.. కాని నష్టపోయిన దానిని రికవరీచేయలేం. రాష్ట్రంలో గత ఆరునెలలుగా బూతులు లేవు . అంతకుముందు ప్రతీ రోజు బూతులు మాట్లాడేవారు. ఇప్పుడు అక్కడక్కడ మాత్రమే వినిపిస్తున్నాయి. వాటిని కట్టడి చేయగలిగాం కానీ, నష్టాన్ని భర్తీ చేయలేకపోతున్నాం. పోలవరం ప్రాజెక్టుకు నేను ఇచ్చిన అన్ని డెడ్ లైన్లను పూర్తిచేశాం. ఒక్కొక్కసారి విధి డెడ్ లైన్‌ను మార్చుతుంది. ఆర్అండ్ఆర్ ప్యాకేజ్‌ను రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో 41.15మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు, రెండవ దశలో 45.75మీటర్ల ఎత్తులో ముంపుకు గురయ్యే నిర్వాసితులకు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతికి బయలుదేరి వెళ్లారు. ఆయనవెంట మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు ఉన్నారు.

# పోలవరంపై చంద్రబాబు అబద్దాలు

## మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలి గించాయి.. నాలుగు సార్లు ముఖ్య మంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్దాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలను కున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్దాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలో నైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడు కుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులుకు అడ్డం పడ్డారు.. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాలు



కూలీలు దొరకకపోయినా, ప్రత్యామ్నాయ మార్గాలలో, నదిని డైవర్ట్ చేసి ,స్పిల్ వే పూర్తి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. చంద్రబాబు పోలవరాన్ని 2027కి పూర్తి చేస్తామని చెప్తున్నారు.. 2018 పూర్తి చేస్తామన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..? అని ÷ర్ అయ్యారు.. కేంద్రం మొదటి దశకు 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది.. ఆ నిధుల విడుదల వెనక ఓ కుట్ర ఉంది.. 41.15 కు మాత్రమే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడానికి చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు.. రెండవ దశ నిర్మాణాలు ఉండవు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టడానికి జరుగుతున్న కుట్ర ఇది అంటూ సంచలన ఆరోపణల చేశారు.. నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకొని పిచ్చి మాటలు మాట్లాడు తున్నాడు.. చంద్రబాబు 100 అబద్దాలు ఆడితే, నిమ్మల రామా నాయుడు, 102 అబద్దాలు ఆడు తున్నాడు.. ఇలాంటి అబద్దాలు ఆడితే ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

తెలంగాణ సమాజం

# మేడారం ఆలయాలకు మహర్దశ

**అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయింపు**

**నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు**

**పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి**

**2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి**

**హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నా.. వాటిని శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

# మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?

**ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది.

# దేశం కోసం మోడీ మూడు గంటలు మాత్రమే నిద్రపోతున్నారు

**ప్రధానిపై సైఫ్ అలీఖాన్ ప్రశంసలు**

**ప్రధాని మోడీతో కపూర్ ఫ్యామిలీ భేటీ**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

దివంగత నటుడు రాజ్ కపూర్ శత జయంతి సందర్భంగా కపూర్ కుటుంబం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఈ ఈవెంట్ కు ప్రధాని మోడీని కూడా ఆహ్వానించారు. ఇందుకోసం ఇటీవలే కపూర్ ఫ్యామిలీ ఢిల్లీ వెళ్లి మోడీని ప్రత్యేకంగా కలిసింది. కరీనా కపూర్, నీతూ కపూర్, కరిష్మా కపూర్, రణబీర్ కపూర్, అలియా భట్, రిద్ధిమా కపూర్ సహానీ, సైఫ్ అలీ ఖాన్ అందరూ మోడీని కలిశారు. ఆయనతో సరదాగా ముచ్చటించారు. తాజాగా ప్రధానితో జరిగిన సంభాషణను దేవర విలన్ సైఫ్ అలీఖాన్ పంచుకున్నారు. 'పార్లమెంటు సమావేశాల తర్వాత మమ్మల్ని కలవడానికి మోదీ గారు వచ్చారు. కాబట్ అప్పటికే వారు కాస్త అలసిపోయి ఉంటారని నేను ఊహించాను. కానీ ఆయన మా అందరినీ చూడగానే నవ్వుతూ చాలా బాగా మాట్లాడారు. కరీనా, కరిష్మా, రణబీర్.. అంటూ పేరు పేరునా పలకరించారు. మోడీని ఇలా కలవడం కపూర్ కుటుంబానికి చాలా గౌరవప్రదమైన విషయం'."ఈ పర్యటనలో ప్రధాని మోడీ వ్యక్తిగతంగా నా తల్లిదండ్రుల గురించి అడిగారు. అలాగే నా బిడ్డలు తైమూర్ , జహంగీర్ ల గురించి కూడా ప్రస్తావించారు. అలాగే ఆయన మాకోసం ఒక స్పెషల్ ఆటోగ్రాఫ్ ఇచ్చారు. ప్రధాని హోదాలో మన దేశాన్నిఅభివృద్ధి చేసేందుకు మోడీ చాలా కష్టపడుతున్నారు. ఆయన నిత్యం ప్రజలను కలిసేందుకు తన సమయాన్ని వెతుక్కుంటున్నారు. రోజులో ఎంత సేపు విశ్రాంతి తీసుకుంటారని నేను మోడీని అడిగాను. రాత్రిపూట మూడు గంటలు మాత్రమే నిద్రపోతారని తెలిసి ఆశ్చర్యపోయాను. ప్రధాని మోడీని కలవడం మాకెంతో ప్రత్యేకం. మా కోసం సమయాన్ని వెచ్చించి, మా కుటుంబాన్ని ఇంతగా గౌరవించినందుకు ఆయనకు కృతజ్ఞతలు' అని సైఫ్ చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

## మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్

**హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కస్టమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో ముగ్గురు నగరంలో స్థానిక రిసీవర్సుగా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని రాచకొండ సీపీ తెలిపారు. అయితే ఈ పప్పీస్ట్రాను పాలు వాటర్, ఛాయ్‌లో కలుపుకుని తాగుతారు. మరోవైపు, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు.

# ఫోన్ కోసం అన్నదమ్ముల మధ్య లొల్లి

**యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ అన్న**

**జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన**

**హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

నేటి కాలంలో పిల్లలు, యువత ఫోన్‌లకు అడిక్ట్ అయిపోతున్నారు. కాసేపు కూడా ఫోన్ వదలలేని స్థితికి వస్తున్నారు. నిద్రలేచింది మొదలు.. రాత్రి నిద్రకు ఉపక్రమించే వరకూ చేతిలో ఫోన్ ఉండాల్సిందే. పొరబాటున ఎవరైనా ఫోన్ లాక్కుంటే వారిపై దాడికి తెగబడటం.. లేదంటే తమను తామే గాయపరచుకోవడం, ఆత్మహత్య చేసుకోవడం వంటి పనులు చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిపోతున్నాయి. ఆ మధ్య కాలేజీలో ఓ టీచర్ విద్యార్థి వద్ద ఫోన్ లాక్కున్నందుకు ఏకంగా తరగతి గదికి కత్తి తీసుకొచ్చి.. టీచర్‌ను పొడిచాడు. మరో ఘటనలో ఫోన్ చూడొద్దని తల్లి మందలించిందని ఓ యువతి ఇంట్లోకెళ్లి ఫ్యాన్కు ఉరి పెట్టుకుంది. దేశ నలుమూలలగా ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోనూ ఈ తరహా ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే.. ఫోన్ విషయంలో అన్నదమ్ముళ్లు గొడవపడ్డారు. ఇద్దరినీ తండ్రి మందలించడంతో మనస్థాపం చెందిన తమ్ముడు యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి జమ్మిగడ్డలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌లోని జమ్మిగడ్డలోని బీజేనగర్ కాలనీలో వెంకటేశ్ కుటుంబంతో సహా కాపురం ఉంటున్నాడు. ఇతడికి భార్య, ముగ్గురు కుమారు ఉన్నారు. కుమారులు సాయికృష్ణ, సాయికుమార్, రాకేశ్ స్థానికంగా చదువుకుంటున్నారు. అయితే డిసెంబర్ 14న ఫోన్ విషయంలో కుమారులు సాయికృష్ణ, సాయి కుమార్ గొడవపడుతుండటంతో వద్దని తండ్రి వారించాడు. ఈ క్రమంలో పెద్దవాడు అయిన సాయికృష్ణను తండ్రి మందలించి, ఏదో ఒక పని చేసుకుని బతకాలని, ఫోన్ చూస్తూ కాలక్షేపం చయవద్దని చెప్పడంతో సాయికృష్ణ తీవ్రంగా మనస్థాపం చెందాడు. అనంతరం అదేరోజు రాత్రి 9 గంటల సమయంలో సాయికృష్ణ(18) యాసిడ్‌ని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సాయికృష్ణను సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

**ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్**

**తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల**

**హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్

11-03-2025 - మాథ్స్ పేపర్ 1%ూ%, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1

13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1%దీ% , జూలాజి పేపర్ - 1, హిస్టరీ పేపర్-1

17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్

12-03-2025 - మాథ్స్ పేపర్ 2%ూ%, బోటని , పొలిటికల్ సైన్స్

15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2%దీ% , జూలాజి, హిస్టరీ

18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

# జైపూర్‌లో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్

**అపస్మారక స్థితికి చేరుకున్న పలువురు విద్యార్థులు**

**జైపూర్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని ఒక కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గ్యాస్ లీక్ అయింది. దీంతో చాలా మంది విద్యార్థులు అపస్మారక స్థితికి చేరుకున్నారు.ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరుకోవడంతో వెంటనే రంగంలోకి దిగిన గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ చర్యలు తీసుకున్నారు. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్ భవనానికి సీలు వేశారు. ప్రమాదం ఎలా జరిగిందో కార్పొరేషన్ బృందం ఆరా తీస్తోంది. కోచింగ్ సెంటర్ నిర్వహణలో అనేక లోపాలున్నట్లు కార్పొరేషన్ బృందం గుర్తించింది. గోపాల్‌పురా ప్రాంతంలోని రిద్ధి సిద్ధిలో ఉంది ఈ కోచింగ్ సెంటర్. ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్‌లో అకస్మాత్తుగా కొంతమంది విద్యార్థులు తరగతి గదిలోనే స్పృహతప్పి పడిపోవడంతో కలకలం రేగింది. తరగతి గదిలో దుర్వాసన వ్యాపించడంతో 10 మందికి పైగా విద్యార్థుల ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. విద్యార్థుల పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. విద్యార్థులను తరగతి గది నుంచి బయటకు తీసి సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.సమాచారం మేరకు ఆదివారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో పిల్లలు కోచింగ్ క్లాస్‌లో కూర్చుని చదువుకుంటున్నారు. అకస్మాత్తుగా ఏసీ లోపల నుంచి గ్యాస్ లీక్ అయి.. దుర్వాసనతో ఉన్న వాయువు గదిలో వ్యాపించింది. ఈ దుర్వాసనతో విద్యార్థుల ఆరోగ్యం క్షీణించింది. దీంతో కోచింగ్ యాజమాన్యం వెంటనే 108కి సమాచారం అందించింది. 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులందరినీ సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం అందరూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇతర పిల్లలు కూడా తరగతి గదిలో కూర్చున్నారు, వారిలో 10 మంది ఆరోగ్యం క్షీణించింది. తరగతులు జరుగుతున్న సమయంలో స్టూడెంట్స్ కు ఈ పరిస్థితి ఎదురైంది. విద్యార్థులు ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోవడంతో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసి కోచింగ్ సెంటర్ వెలుపల భారీగా జనం గుమిగూడారు. విద్యార్థులు నడిచే స్టేజ్ లో కూడా లేకపోవడంతో అంబులెన్స్ వద్దకు వారిని ఎత్తుకుని చేర్చినట్లు తెలుస్తోంది.ప్రమాద వార్త తెలియగానే జైపూర్ గ్రేటర్ మేయర్ సౌమ్య గుర్జార్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. విచారణ బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు.

# చైనాలో జరిగిన ఓ వింత ఘటన

**ప్రియుడి భార్యపై మహిళ కేసు**

**డబ్బులు తీసుకుని విడాకులు ఇవ్వడం లేదని ఫిర్యాదు**

**పిటిషనర్ కు అనుకూలతీర్పుకు కోర్టు నిరాకరణ**

**మార్నింగ్ పోస్ట్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

చైనాలో జరిగిన ఓ వింత ఘటన ఇప్పుడు వార్తల్లో నిలిచింది. తన ప్రియుడికి విడాకులు ఇవ్వడం లేదంటూ అతని భార్యపై ఓ మహిళ కేసు వేసింది. తన నుంచి 1.2 మిలియన్ యువాన్లు తీసుకున్న తర్వాత కూడా విడాకులకు ఒప్పుకోవడం లేదని పేర్కొంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్?లో వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. ఈ వింత కేసు ఒక వ్యక్తి చుట్టూ కేంద్రీకృతమైంది. చైనాలోని ఫుజియాన్ ప్రావిన్స్?లోని షిషికి చెందిన హాన్ 2013లో తన భార్య యాంగ్?ను వివాహం చేసుకున్నాడు. హాన్- అతని భార్య యాంగ్?కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కానీ షి అనే తన సహోద్యోగితో ఎఫైర్ ప్రారంభించాడు ఆ వ్యక్తి. హాన్ నవంబర్ 2022 లో తన ప్రేయసితో ఒక కుమారుడిని కూడా కన్నాడు! ఆ సమయంలో షి.. హాన్ భార్యను ఎదుర్కొని విడాకులకు అంగీకరించేలా ఒప్పించే ప్రయత్నం చేసింది. ఈ మేరకు.. ఆమె తన భర్తకు విడాకులు ఇవ్వడానికి అంగీకరిస్తే యాంగ్?కు మొత్తం 2 మిలియన్ యువాన్లు చెల్లిస్తానని డీల్? కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా 2022 చివరి నాటికి షి 1.2 మిలియన్ యువాన్లను (సుమారు రూ.1.3 కోట్లు) యాంగ్?కి బదిలీ చేసింది. దురదృష్టవశాత్తు విడాకుల ఒప్పందంలో 1.2 మిలియన్ యువాన్లు చెల్లించడంతో షి ఆర్థిక ఇబ్బందులకు గురైంది. కానీ యాంగ్? విడాకులు ఇవ్వలేదు. యాంగ్ విడాకులకు అంగీకరిస్తుందని ఏడాది పాటు ఎదురుచూసిన తర్వాత, షి తన డబ్బును తిరిగి డిమాండ్ చేయడం ప్రారంభించింది.యాంగ్ డబ్బును తిరిగి ఇవ్వడానికి నిరాకరించడంతో విసుగు చెందిన షి 1.2 మిలియన్ యువాన్లను రికవరీ చేయడానికి ఆమెపై కేసు వేసింది. తనకు, యాంగ్?కు మధ్య మౌఖిక ఒప్పందం ఉందని, యాంగ్ హాన్?కు విడాకులు ఇవ్వడంపై ఈ చెల్లింపు ఆధారపడి ఉందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే షిషి పీపుల్స్ కోర్టు షికి అనుకూలంగా తీర్పు ఇవ్వడానికి నిరాకరించింది. షి చెల్లింపు సామాజిక నైతిక ప్రమాణాలను, ప్రజాభద్రతను ఉల్లంఘించిందని, ఇది చట్టబద్ధమైన వివాహానికి విఘాతం కలిగిస్తుందని కోర్టు పేర్కొంది. రిఫండ్ కోసం ఆమె దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరణకు గురైనప్పటికీ, హాన్ తన భార్యకు తెలియకుండా షి కోసం 6 మిలియన్ యువాన్లకు పైగా ఖర్చు చేసినట్లు కోర్టు విచారణలో వెల్లడైంది.

# శ్రీశైలంలో ఘనంగా స్వర్ణరథోత్సవం

**మల్లికార్జున స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు**

**శ్రీశైలం,డిసెంబర్16(తెలంగాణ సమాజం)**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకాకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీమల్లికార్జున స్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ మాడవీధులలో రాజగోపురం, హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా జరిగింది. స్వర్ణరథోత్సవంలో వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆశీనులైన శ్రీస్వామి అమ్మవారు మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.



# అప్పులపై ఆర్థిక మంత్రి తప్పుడు నివేదిక

## బీఆర్ఎస్‌కు భంగం కలిగిలా హక్కుల ఉల్లంఘన

## : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

తెలంగాణ అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఉద్దేశపూర్తంగా తప్పుడు సమాచారం ఇచ్చారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు సభా హక్కుల ఉల్లంఘటన నోటీసు ఇస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్' పేరుతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన నివేదిక నిరూపించింది. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ.3,89,673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించింది. అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారు. అందువల్ల తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడించారు.



# అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

## జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు ఏం చేశారు

## : పాడి కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతు ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదని విమర్శించారు. వెంటనే ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిపై 75 లక్షల మంది రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణ అప్పు రూ.3 లక్షల 17 వేల కోట్లే. కానీ, అప్పు రూ.7 లక్షల కోట్లంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తామని వెల్లడించారు.



# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

## ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం



చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రివిలేజ్

## అప్పులపై తప్పుడ నివేదిక వెల్లడించారని ఆరోపణ

**హైదరాబాద్, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. అందుకే సభాహక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారని తెలిపారు. కావున తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని తమ పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్రాక్టర్లతో ర్యాలీగా శంభూ బార్డర్ రైతులు

## వీడియో వైరల్


**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**

కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు. ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్ధతు ధర సహా పలు డిమాండ్‌ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

# ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

## జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (తెలంగాణ సమాజం):**



తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

## భోగివరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల,డిసెంబర్16(తెలంగాణ సమాజం):**

ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్నవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబల్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాల్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.


# ఆలయంలో ఇళయ రాజాకు అవమానం

దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు ఆలయంలో అవమానం జరిగినట్లు తెలుస్తుంది. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో ఉన్న ఆండాళ్ దేవాలయంలో గర్భగుడికి వెళ్లిన ఇళయరాజాను అక్కడున్న పూజారులు బయటకు పంపించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డిసెంబర్ 16 నుంచి మార్గశిర మాసం ప్రారంభమవుతుండటంతో తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు ఆండాళ్ ఆలయంలోని అండాళ్, రంగమన్నార్‌లన్ దర్శించుకునేందుకు ఇళయరాజా ఆలయానికి చేరుకున్నాడు. ఆలయంలోకి వెళ్లిన అనంతరం ఇళయరాజాతో పాటు చిన్నజీయర్ కూడా అతడి వెంట ఉన్నాడు. అయితే స్వామివారి దర్శనం కోసం గర్భగుడి ముందు ఉన్న అర్ధ మండపంలోకి రాజా ప్రవేశించడానికి ప్రయత్నించగా.. అక్కడ ఉన్న పూజారులతో పాటు చిన్న జీయర్ కూడా బయటనే ఉండమని చెప్పారు. దీంతో అర్ధ మండపం మెట్ల దగ్గర నిలబడి ఇళయరాజా ఆలయ మర్యాదలను స్వీకరించడంతో పాటు స్వామివారిని దర్శించుకున్నాడు. అయితే గర్భగుడిలోకి ఇళయరాజాను రానివ్వక పోవడం కలకలం రేపింది. ఈ విషయంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో పాటల్లో స్వామిని కీర్తించిన సంగీత విద్వాంసుడికి దక్కిన గౌరవం ఇదేనా అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




# ఆయుధ పూజకు స్టెప్పులేసిన రాజమౌళి

ఆస్కార్ అవార్డు విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి బాజాలు మోగిన విషయం తెలిసిందే. ఆయన చిన్న కుమారుడు మత్తు వదలరా ఫేం శ్రీ సింహా తాజాగా పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటిని శ్రీసింహ వివాహం చేసుకున్నాడు. అయితే వీరి పెళ్లిలో రాజమౌళి దంపతులు అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు స్టెప్పులేసిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో ఇప్పటికే వైరల్‌గా మారింది. అయితే పెళ్లి అనంతరం శ్రీ సింహ బారాత్ జరుగగా.. ఈ వేడుకలో రాజమౌళి మళ్లీ తన డాన్స్‌తో అలరించాడు. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమాలోని ఆయుధ పూజ పాటకి కీరవాణి పెద్ద కొడుకు కాలా భైరవతో కలిసి స్టెప్పులేశాడు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.



# సీమ బ్యాక్‌డ్రాప్‌తో నిఖిల్ కొత్త సినిమా

కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్. గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్స్ట్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హెూంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్. మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీతో నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.



# అల్లుఅర్జున్ సీఎం అవుతాడు : జోతిష్యుడు వేణు స్వామి



తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడు వార్తల్లో నిలిచే ప్రముఖ జోతిష్యుడు వేణు స్వామి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. జైలుకి వెళ్లిన వాళ్లందరూ సీఎం అవుతున్నారు కాబట్టి అల్లు అర్జున్ కూడా ఫ్యూచర్‌లో సీఎం అవుతాడని తెలిపాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లిన వచ్చిన అనంతరం ఎలా సీఎం అయ్యాడో అలాగే అల్లు అర్జున్ కూడా ముఖ్యమంత్రి అవుతాడని.. జైలుకు వెళ్లిన అనంతరం జగన్ ఎలా కసితో బయటికి వచ్చాడో అంతకంటే 100 100 రేట్ల ఫైర్‌తో అల్లు అర్జున్ బయటికి వచ్చాడు. అతడు ఇప్పుడు పాన్ ఇండియన్ స్టార్ అయ్యాడు. భవిష్యత్‌లో ముఖ్యమంత్రి కూడా అయ్యే ఛాన్స్ ఉంది అంటూ వేణు స్వామి తెలిపాడు.

# బాధిత కుటుంబాన్ని కలుస్తా : అల్లుఅర్జున్

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను తాను కలవలేక పోతున్నానంటూ అల్లు అర్జున్ తాజాగా తెలిపారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'దురదృష్టకర సంఘటన తర్వాత వైద్య సంరక్షణలో ఉన్న శ్రీతేజ్ గురించి నేను ఆందోళన చెందుతున్నాను. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయపరమైన విచారణ కారణంగా.. ఈ సమయంలో శ్రీతేజ్‌ను, అతడి కుటుంబాన్ని కలవలేకపోతున్నాను. త్వరలోనే వారి కుటుంబాన్ని కలిసి మాట్లాడతాను. వైద్యపరంగా, కుటుంబ పరంగా వారిని ఆదుకుంటానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాను' అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను ఈనెల 13న చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం శనివారం ఉదయం బెయిల్‌పై ఆయన్ని విడుదల చేశారు.



# అగ్రనటుడు ప్రభాస్‌కు షూటింగ్‌లో గాయం

అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఈ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానాలకు ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్న.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకొచ్చాడు.



# తుపాకీని సరెండర్ చేసిన మోహన్‌బాబు



ఫ్యామిలీ గొడవల నేపథ్యంలో నటుడు మంచు మోహన్ బాబు తన లైసెన్స్‌డ్ గన్‌ను పోలీసులకు సరెండర్ చేశారు. మోహన్ బాబు తన పర్సనల్ పీఆర్వో ద్వారా డబుల్ బ్యారెల్ గన్‌ను చంద్రగిరి పోలీసులకు అప్పగించిట్లు సమాచారం. గతకొన్ని రోజులుగా మంచు మోహన్ అతడి కుమారుడు మంచు మనోజ్‌లకు మధ్య వివాదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోహన్ బాబు, మంచు మనోజ్ బాబు పోలీసులను ఆశ్రయించగా.. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా వారి తుపాకుల్ని సరెండర్ చేయమని పోలీసులు ఆదేశించారు.